క్లుప్తంగా

ఎమ్మెల్యే పరామర్శ



బెవర ప్రసాద్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం: మండలంలోని కొండకెంగువ గ్రామంలో వైఎస్సార్ సీపీ నేత బెవర ప్రసాద్ తల్లి సింహాచలమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు సోమవారం ఆ గ్రామం వెళ్లి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, వైస్ ఎంపీపీ బెల్లాన ప్రసాద్, మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు తదితరులు ఉన్నారు.

బొబ్బిలి: మండలంలోని నారసింహునిపేటలో వైఎస్సార్ సీపీ కార్యకర్త అక్కేన సత్యంనాయుడు సతీమణి పార్వతి సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు సాయంత్రం ఆ గ్రామం వెళ్లి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆమె మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ నరసింహులు

రాజాం సిటీ: సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సచివాలయ సిబ్బందికి జెడ్పీటీసీ బండి నరసింహులు సూచించారు. సోమవారం మండలంలోని పెనుబాక గ్రామ సచివాలయంలో ఉద్యోగులు, వలంటీర్లతో సమావేశమైన ఆయన స్పందన కార్యక్రమంలో వచ్చిన వినతులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని విధాలా గ్రామాన్ని జిల్లాకే ఆదర్శంగా నిలపాలన్నారు. చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బండి బోడెమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల ఆస్తుల వివరాలు నమోదు చేయండి



వంగర: సూచనలిస్తున్న ఎంఈఓ దుర్గారావు

వంగర: ప్రభుత్వ పాఠశాలల ఆస్తుల వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి భద్రపరచాలని ఎంఈఓ వై.దుర్గారావు సూచించారు. సోమవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో సీఆర్‌టీలతో సమావేశమైన ఆయన జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీకి సూచనలు చేశారు. అలాగే ఎస్‌ఏ–2 పరీక్షల నిర్వహణకు ప్రశ్నాపత్రాలను ఆయా పాఠశాలలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



రేగిడి స్వయంశక్తి సంఘాల మహిళలకు సూచనలిస్తున్న ఏపీఎం మంగమ్మ

రేగిడి: మహిళలు ఆర్థికంగా అభివద్ధి చెందాలని ఏపీఎం పి.మంగమ్మ ఆకాంక్షించారు. సోమవారం మండలంలోని రేగిడి, ఆమదాలవలస, అప్పాపురం గ్రామాల్లోని స్వయం శక్తి సంఘాల మహిళలతో సమావేశమైన ఆమె రాష్ట్ర ప్రభుత్వం స్వయంశక్తి సంఘాల ఆర్థిక పరిపుష్టితకు చేయూతనిస్తోందని, ప్రతీ ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలతో చిన్న, చిన్న వ్యాపారాలు పెట్టుకుని ప్రతి ఒక్కరూ ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలన్నారు. స్త్రీ నిధి ద్వారా తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండా ప్రతినెలా చెల్లించాలన్నారు.

అలజంగిలో 'ప్రచార భేరి'



అలజంగిలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

బొబ్బిలి: మండలంలోని అలజంగి గ్రామంలో ప్రచార భేరి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ చేపట్టే ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పొట్నూరు శంకరరావు, మునకాల శ్రీనివాసరావు పాల్గొని, మతం ముసుగులో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయం, అక్రమాలను ఎండగట్టారు. మోదీ సర్కారు నిత్యం పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ సామాన్య ప్రజానీకం సంక్షేమాన్ని పట్టించుకోవడం మానేసిందని విమర్శించారు. నోట్ల రద్దు దగ్గర నుంచి జీఎస్‌టీ, నల్లచట్టాల వరకు అన్నీ కేంద్రానివి ప్రజావ్యతిరేక నిర్ణయాలేనన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కోట అప్పన్న, రైతు సంఘం నాయకుడు ఎస్.గోపాలం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



రాజాం సిటీ: బొద్దాంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో జెడ్పీటీసీ నర్సింహులు, వైస్ ఎంపీపీ వర్షిణి తదితరులు



రాజాం: చిక్కాలవీధిలో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అతికిస్తున్న పార్టీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు



రేగిడి: కందిశలో జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమ ప్రచారం



సంతకవిటి: మిర్తివలసలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ లక్ష్మీనీరజభూపతినాయుడు, ఎంపీటీసీ చిన్నమ్మడు



రామభద్రపురం: కొట్టక్కిలో ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతి

బొబ్బిలి, రాజాం నియోజవర్గాల్లో జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లంతా ఇంటింటికీ వెళ్లి, నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. గతంలో టీడీపీ పాలనకు, ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలని, రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అన్ని వర్గాలకు అన్ని విధాలా అండగా నిలుస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే వచ్చే ఎన్నికల్లోనూ మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని కోరారు. – సాక్షి నెట్‌వర్క్



బాడంగి: తెంటువలసలో మాజీ సర్పంచ్ తెంటు రామారావు ప్రచారం



బాడంగి: భీమవరంలో ప్రభుత్వ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న సచివాలయ కన్వీనర్ తెర్లి శ్రీనివాసరావు



తెర్లాంలో జరిగిన కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు

సమస్యల పరిష్కారానికే 'జగనన్నకు చెబుదాం'

- జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అధికారులు



బొబ్బిలి: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వినతులు పరిశీలిస్తున్న ఆర్‌డీఓ శేషశైలజ



తెర్లాం: అధికారులకు సూచనలిస్తున్న ఎంపీడీఓ రామకృష్ణ



రాజాం: స్పందన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

తెర్లాం: ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రతీ సోమవారం జగనన్నకు చెబుదాం(స్పందన)కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి, పరిశీలించడంతో పాటు సకాలంలో వాటిని పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు వర్తించని వారు ఎవరైనా స్పందనలో దరఖాస్తు చేసుకుంటే ఇంతవరకు ఎందుకు ఆ పథకం వర్తించలేదో వివరించి, ఆ పథకాన్ని పొందేందుకు అర్హత ఉంటే సంబంధిత సచివాలయానికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

రాజాం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎంపీడీఓ బాసూరి శంకరరావు పలువురు సమర్పించిన అర్జీలను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్పందనకు వచ్చిన వినతులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, ఉపాధి హామీ పనులు పక్కాగా చేపట్టాలని, వేసవి నేపథ్యంలో ఎక్కడా తాగునీటి ఇక్కట్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఆర్ జేఈ ప్రభాకరరావు, ఏపీఓ సాయిరాం, ఏపీఎం దధికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: స్థానిక ఆర్‌డీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమంలో ఆర్‌డీఓ పి.శేషశైలజ పాల్గొని, పలువురు సమర్పించిన వినతులను పరిశీలించారు. అనంతరం వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీదారులు కూడా సమస్యలను నోటిమాట ద్వారా కాకుండా దరఖాస్తు సమర్పించి తెలియజేయాలన్నారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- జెడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతి



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న జెడ్పీటీసీ సరస్వతి

రామభద్రపురం: గ్రామీణ ప్రాంతాల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జెడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతి అన్నారు. మండలంలోని కొట్టక్కి గ్రామంలో మధ్య వీధి, రుంకాన వీధులను కలుపుతూ రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, కాలువ నిర్మాణానికి ఆమె సోమవారం భూమిపూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంపై సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టిసారిస్తున్నారన్నారు. ప్రతీ గ్రామంలో సచివాలయం పరిధిలో రూ.20 లక్షల వ్యయంతో ఇప్పటికే అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. మరికొన్ని అభివృద్ధి పనులకు కూడా సన్నాహాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పికొండ అనురాధ, ఎంపీటీసీ రమణమ్మ పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



వంగర: వేతనదారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు

వంగర: మండలంలోని అరసాడ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ వావిలపల్లి శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన వేతనదారుల మస్తర్లు, పని, పని ప్రదేశంలో వేతనదారులకు కల్పించిన సదుపాయాలు గమనించారు. వేసవి ఎండల కారణంగా వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రతిఒక్కరూ వాటర్‌బాటిల్ తెచ్చుకోవాలని, పని చేసే చోట టెంటు వేసుకోవాలన్నారు. రెండు పూటలా చల్లగా ఉన్న సమయంలోనే పని చేసుకోవాలన్నారు. అనంతరం వేతనదారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులతో సమావేశమైన ఆయన స్పందన కార్యక్రమంలో ప్రజలు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఈఓపీఆర్‌డీ లోపింటి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

జనసంచార ప్రాంతాల్లో వైద్య శిబిరాలు

రాజాం: వేసవిని దృష్టిలో ఉంచుకుని జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వార్డు సచివాలయ ఆరోగ్య కార్యదర్శులకు మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు సూచించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆరోగ్య కార్యదర్శులతో సమావేశమైన ఆయన స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌తో పాటు బొబ్బిలి, పొనుగుటివలస, అంబేడ్కర్ జంక్షన్లతో పాటు మాధవబజార్ ఏరియాలో వైద్య శిబిరాలు నిర్వహించి, ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందజేయాలన్నారు. వడదెబ్బ బారినపడకుండా పాదచారులు, ప్రయాణికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

మురుగు కాలువల్లో చెత్త వేస్తే చర్యలు



లచ్చయ్యపేటలో మురుగు కాలువలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ కృష్ణారావు

రాజాం సిటీ: స్థానిక పట్టణంలోని మురుగు కాలువల్లో చెత్త వేస్తే సంబంధిత ఇంటి యజమానులపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని లచ్చయ్యపేట సచివాలయం–2 పరిధిలోని కాలువలను పరిశీలించిన ఆయన కాలువల్లో చెత్త పేరుకుపోయి ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. కాలువల్లో చెత్త వేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు. కాలువల్లో మురుగు పేరుకుపోతే మీరే ఇబ్బంది పడతారన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా హద్దురాళ్ల ఏర్పాటు

తెర్లాం: భూముల రీసర్వేలో భాగంగా మండలంలోని వెలగవలస, గొలుగువలస, కూనాయవలస, కొరటాం గ్రామాల్లో హద్దురాళ్ల ఏర్పాటు చురుగ్గా కొనసాగుతోంది. గొలుగువలస గ్రామంలో ఏర్పాటు చేస్తున్న హద్దు రాళ్లను పరిశీలించిన తహసీల్దార్ డోల రాజేశ్వరరావు ఇప్పటికే మండలంలోని చాలా గ్రామాల్లో రీసర్వే, సరిహద్దుల గుర్తింపు పూర్తయిందని తెలిపారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

రేగిడి: బాధ్యతాయుతంగా పనిచేయాలని అగ్రికల్చర్ అసిస్టెంట్లకు మండల వ్యవసాయాధికారి జి.మురళీకృష్ణ సూచించారు. సోమవారం మండలంలోని అంబకండి రైతు భరోసా కేంద్రంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన వీఏఏలతో సమావేశమైన ఆయన వేసవిలో రైతులు చేయాల్సిన పనులపై అవగాహన కల్పించాలని తెలిపారు. వేసవి దుక్కులు, పాడి దుక్కులు, ఇంకుడు గుంతలు తవ్వే కార్యక్రమం వంటివి రైతులతో చేయించాలన్నారు. కట్టిజనుము, పిల్లిపెసర వంటి విత్తనాలు ఖరీఫ్ దుక్కులకు ముందు వేసేలా అవగాహన కల్పించాలన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

వంగర: జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని హౌసింగ్ ఏఈ జి.పైడితల్లి సూచించారు. సోమవారం మండలంలోని కొప్పరవలస గ్రామంలో నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించి, నిర్మాణాలు చేస్తున్న వారికి దశల వారీగా బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

బొబ్బిలి: తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ అల్లు భాస్కరరావు సూచించారు. స్థానిక పట్టణంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సోమవారం సమావేశమైన ఆయన వేసవి నేపథ్యంలో ఎక్కడా తాగునీటి ఇక్కట్లు ఉండకూడదన్నారు. ప్రతీ గ్రామంలో పాడైపోయిన, మరమ్మతులకు గురైన తాగునీటి బోర్లను బాగు చేయాలని తెలిపారు.

'జగనన్నే మా భవిష్యత్'కు అపూర్వ ఆదరణ

- ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం: ప్రజాసమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోందని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావుతో ఎమ్మెల్యే సోమవారం సమావేశమై, జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై సమీక్షించారు. ఎంపీపీ మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్తున్నప్పుడు తమను ప్రజలు గొప్పగా ఆదరిస్తున్నారని, ఇదే ప్రభుత్వం పట్ల ప్రజలకున్న అభిమానానికి నిదర్శనమన్నారు. నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న పథకాల వాటి ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరిస్తున్నామని ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు 600 హామీలు ఇచ్చి, ఒక్కటీ అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ద్రోహానికి చంద్రబాబు మారుపేరైతే..సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశ్వసనీయతకు బ్రాండ్ అంబాసిడర్ అని ప్రశంసించారు. బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని కనీస జ్ఞానం లేని లోకేష్ ఆయన పాదయాత్రలో అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. వైఎస్సార్ సీపీలోనే అన్ని వర్గాలకు అన్ని రంగాల్లో న్యాయం జరుగుతోందన్నారు. నామినేటెడ్, కేబినెట్ పోస్టులలో సింహభాగం బీసీలకే ఇచ్చిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ అని అన్నారు. జగనన్న పాలనలో టీడీపీ జన్మభూమి కమిటీల దోపిడీ పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగిందన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వంపై బురద జల్లేందుకు ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని హితవుపలికారు. ప్రజలకు సంతృప్తికరమైన పాలన అందించడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాడంగి: మండలంలో 11 రోజులుగా చేపడుతున్న జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని మండల జేసీఎస్ కన్వీనర్ మరిపి శంకరరావు అన్నారు. మండల కేంద్రంలోని తన చాంబర్‌లో సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన ఇప్పటివరకు ముగడ, వీరసాగరం, గజరాయునివలస, కోటిపల్లి గ్రామాల్లో ప్రచారం పూర్తయిందన్నారు. ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సంక్షేమ పాలన వివరిస్తుంటే ప్రజలు జగనన్నకు జేజేలు పలుకుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని గెలిపించుకుంటున్నామన్నారు.

అప్రమత్తతే మనకు రక్ష



రాజాం సిటీ: ప్రమాదంలో చిక్కుకున్న వారిని ఎలా కాపాడాలో విద్యార్థులతో చేసి చూపిస్తున్న ఫైర్ సిబ్బంది



బాడంగి: గ్యాస్ లీకేజీ ద్వారా వచ్చే మంటలను ఎలా ఆర్పివేయాలో అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది



బొబ్బిలి: అగ్నిప్రమాదాలను ఎలా నివారించాలో తెలియజేస్తున్న సిబ్బంది

రాజాం సిటీ: అప్రమత్తతే మనకు రక్షణ కల్పిస్తుందని, అగ్నిప్రమాదాల నివారణపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండి, అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్ఎఫ్ఓ టీఎస్ఎస్ జనార్దనరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో అగ్నిప్రమాదాల నివారణపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాదాలు జరిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని రక్షించే తీరును మాక్‌డ్రిల్ రూపంలో వివరించారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాడంగి: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని కేజీబీవీ(కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయం)లో అగ్నిప్రమాదాల నివారణపై సోమవారం అవగాహన కల్పించారు. షార్ట్‌సర్క్యూట్, గ్యాస్ లీకేజీ కారణంగా సంభవించే అగ్నిప్రమాదాలను ఎలా నివారించాలో అగ్నిమాపక కేంద్రం అధికారి జి.రామినాయుడు వివరించారు. అలాగే ప్రమాదంలో చిక్కుకున్న వారిని కూడా ప్రమాదం బారినపడకుండా మనం ఎలా కాపాడాలో కూడా మాక్‌డ్రిల్ ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నజియా, లీడ్ ఫైర్‌మ్యాన్ త్రినాథ తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో అగ్నిప్రమాదాల నివారణపై సోమవారం అవగాహన కల్పించారు. అపార్ట్‌మెంట్లు, ఇళ్లు, ఆఫీసులు, కిచెన్ రూమ్‌లలో జరిగే అగ్నిప్రమాదాలను ఎలా నివారించాలో ప్రయోగాత్మకంగా వివరించారు. ఆస్తులు, ప్రాణాలను ఎలా కాపాడుకోవాలో తెలిపారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు



మహిళకు ప్రభుత్వ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక పట్టణంలోని 11వ వార్డులో సోమవారం పర్యటించిన ఎమ్మెల్యేకు స్థానికులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ప్రభుత్వం నాలుగేళ్లుగా చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అన్ని వర్గాలకు అన్ని రంగాల్లో అన్ని విధాలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి న్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ నామినేటెడ్ పోస్టుల దగ్గర నుంచి కేబినెట్ వరకు అన్ని వర్గాల వారికి సమప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజాసంక్షేమానికి ఆయన విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. గతంలో టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు చెబితే గానీ ఎక్కడా అభివృద్ధి పని గానీ సంక్షేమ పథకం గానీ అందేది కాదన్నారు. ఇప్పుడు అర్హులై ఉంటే చాలని, దరఖాస్తు చేసుకున్న కొన్ని రోజుల వ్యవధిలోనే లబ్ధి చేకూరుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని ఆదరించి, సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, పార్టీ మండల అధ్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు తెర్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్‌పై ప్రజావేదిక

- వెలుగు చూసిన 'ఉపాధి' అక్రమాలు
- బోర్డుల ఏర్పాటులో నాణ్యతా లోపాలు సహా ఆడిట్ సమయంలో జరిగిన చెల్లింపులపై అభ్యంతరం



ప్రజావేదికలో వివరాలు వెల్లడిస్తున్న డీఆర్‌పీ

సంతకవిటి: స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం, దాని అనుబంధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల సోషల్ ఆడిట్(సామాజిక తనిఖీ)పై సోమవారం ప్రజావేదిక నిర్వహించారు. గత 20 రోజులుగా మండలంలో ఎస్ఆర్‌పీ రవికుమార్‌తో పాటు డీఆర్‌పీల బృందం సామాజిక తనిఖీలు నిర్వహించి, పలు వివరాలు సేకరించారు. అనంతరం గ్రామసభలు నిర్వహించి, అభ్యంతరాలు స్వీకరించారు. ఎంపీడీఓ ఎస్.రఘునాధాచారి అధ్యక్షతన జరిగిన ఈ ప్రజా వేదికలో ఎస్ఆర్‌పీ సమక్షంలో డీఆర్‌పీలు పంచాయతీల వారీగా ఆడిట్ వివరాలు వివరించారు. మండలంలో 2021 ఏప్రిల్ నుంచి 2022 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ జరిగిందని, రూ. 12.84 కోట్ల వేతన అమౌంట్‌తో పాటు రూ.5.99 కోట్ల మెటీరియల్ పనులతో కలిపి మొత్తం రూ.18,83,64,913పై ఆడిట్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇందులో ప్రధానంగా అన్ని పంచాయతీల వద్ద ఉపాధి పనుల బోర్డుల ఏర్పాటులో ఉపాధి అధికారుల చేతివాటం కనిపిస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. పనులు జరిగే చోట వివరాలతో కూడిన బోర్డును ఇటుకలు, సిమ్మెంట్ నిర్మాణాలతో రూ.3,500 విలువ చేసేలా ఏర్పాటు చేయాల్సి ఉండగా, కేవలం రూ.1500 విలువైన బోర్డులు ఏర్పాటు చేశారన్నారు. ఇదే కాకుండా ఆడిట్ ప్రారంభమైన తర్వాత మార్చి 29న రూ.4 లక్షల చెల్లింపులు పలు శాఖలకు బకాయిలు చెల్లించారని వివరించారు. ఈ విషయంపై డీఎల్‌పీఓ వీవీఎస్ లక్ష్మణరావు ఉపాధి ఏపీఓ త్రినాధరావును ప్రశ్నించడంతో పాటు రూ.7,100లు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. బ్లాక్ ప్లాంటేషన్, ఎవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు కనిపించడం లేదన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఎస్. జగన్‌మోహన్‌రావు, క్లస్టర్ ఏపీడీ ఎ.లక్ష్మీపతిరాజు, డీఎల్‌పీఓ వీవీఎస్ లక్ష్మణరావు, జిల్లా విజిలెన్స్ అధికారి ఎ.రవీంద్ర, డీఎల్‌పీ పి.రవి, ఏపీఓ త్రినాధరావు, తహసీల్దార్ సులోచనారాణి తదితరులు పాల్గొన్నారు.